రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com
ప్రకాశం
జిల్లా వార్తలు



- ✳ క్షేత్రస్థాయిలోకి ఇంటూరి
- ✳ రోజంతా పరిశీలనలు, తనిఖీలు
- ✳ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పనితీరు భేష్
- ✳ ఎక్కడికక్కడే అధికారులకు సూచన
- ✳ సమయానికి పనులు చేయాలని ఆదేశం
- ✳ రహదారుల అనుసంధానానికి పెద్దపీట
- ✳ ప్రజలకు మెరుగైన వైద్యం
- ✳ కందుకూరు నియోజవర్గం సర్వతోముఖాభివృద్ధే ఎమ్మెల్యే లక్ష్యం
- ✳ నిజాయితీ నిండుగా.. నిబద్ధతతోడుగా

# పరుగెడుతూ.. పరుగెత్తిస్తూ!!

## దటీజ్ ఇంటూరి మార్క్






**కందుకూరు/వలేటివారిపాలెం, మార్చి 20 (జాతీయ వార్త):** ఎమ్మెల్యే ఇంటూరి.. ఓ పని రాక్షసుడు అనడంలో అతిశయోక్తి లేదు. ఆయన పరుగెడుతూ... అధికారులను పరుగెత్తిస్తున్నారు. వీలుచిక్కినప్పుడల్లా నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. పల్లెపల్లెనూ.. సందర్శిస్తున్నారు. ఆ ప్రాంతంలోని ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకుంటున్నారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రణాళికలు రచిస్తున్నారు. అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఆయా శాఖల మంత్రులు, అధికారులతో మాట్లాడి నియోజకవర్గానికి నిధులు వరద పారిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీలు చేస్తూ , ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యేలా సూచనలు చేస్తూ గతి తప్పిన అధికారులను సిబ్బందిని గాడిలో పెడుతూ నియోజకవర్గంలో తనకంటూ ఓ మార్కును క్రియేట్ చేసుకున్నారు. వలేటివారిపాలెం మండలం పోకూరు నుంచి శాఖవరం, వీఆర్‌కోట, చీమలపెంట మీదుగా రాళ్లపాడు వరకు రోడ్డును అభివృద్ధి చేసే పనులకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం పోకూరులో శంకుస్థాపన చేశారు. రోడ్లు భవనాల శాఖ నుంచి ఎండిఆర్ గ్రాంట్ ద్వారా మంజూరైన 3 కోట్ల రూపాయలతో 18 కిలోమీటర్ల పొడవున రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. భూమి పూజ అనంతరం అధికారులతో మాట్లాడుతూ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం రోడ్డుకు రెండు వైపులా ఉన్న డ్రైనేజీ కాలువలకు సమానంగా కొత్తరోడ్డును నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, జెఈ భరత్ రెడ్డి, ఎంపీడీవో శంకర్రావు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిన వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, సోమినేని తిరుమలరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, ఘట్టమనేని చెంచురామయ్య, నల్లమోతు రవీంద్ర, గురజాల బెంజిమెన్, నాగభూషణం, ఘట్టమనేని సీతయ్య, అత్తోట వెంకటేశ్వర్లు, ఆలూరి రాములు, పెగడ శ్రీనివాసులు, చెరువుపల్లి సాంబయ్య, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆకస్మిక తనిఖీ



కందుకూరులోని ఎంపీడీవో కార్యాలయంలో పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్నర్ షిప్) బ్లాక్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది విధులు, వారి పనితీరును పరిశీలించారు. గ్రామాల వారీగా ఎంతమంది పేదలను గుర్తించారు, ఏయే సమస్యలపై వివరాలు సేకరించారు, ఈ ఏడాది కాలంలో తయారుచేసిన రిపోర్టులు... తదితర అంశాలను ఎమ్మెల్యే సమీక్ష చేశారు. గ్రామాలలో జీవనాధారం లేని నిరుపేదలతో పాటు తల్లిదండ్రులు లేని పిల్లలు, ఒంటరి వృద్ధుల సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వారికి ప్రభుత్వం, దాతల ద్వారా సహాయం అందేటట్లుగా పనిచేయాలని సూచించారు. అలాగే గ్రామస్థాయిలో ప్రజలు కోరుకుంటున్న అంతర్గతరోడ్లు, పొలాలకు వెళ్లే డొంక రోడ్లు, స్మశానాలు లాంటి మౌలిక వసతులు కూడా గుర్తించాలన్నారు. ప్రజలు ఏమేమి కోరుకుంటున్నారో సర్వే చేసి, తమకు తెలియజేస్తే, వాటి ప్రకారం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. కొన్నిచోట్ల పంచాయతీ కార్యదర్శులు తమకు సమాచారం సరిగా ఇవ్వటం లేదని కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని పిలిపించి మాట్లాడారు. పీ4 సిబ్బందికి అవసరమైన సమాచారం కచ్చితంగా ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే పన్ను వసూళ్ల పైనా ఎమ్మెల్యే సమీక్ష చేశారు. మండలంలో పంచాయతీల వారీగా పన్ను వసూళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మోపాడు, మాచవరం, కొండికందుకూరు, నరిశెట్టివారిపాలెం గ్రామాలలో పన్ను బకాయిలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ నెలాఖరులోగా 95 శాతం పన్నులు వసూలు చేయాలని, అప్పుడే గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నిధులు సర్దుబాటు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.







### ఆరోగ్యానికి పెద్దపీట..

శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించారు ఇందులో భాగంగా శుక్రవారం కందుకూరు టీడీపీ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై... లబ్ధిదారులకు 14.4 లక్షల ఆర్థిక సహాయాలు అందించారు. కందుకూరు పట్టణంలోని 15 మందికి 7.14 లక్షలు, మండలాల్లోని18 మందికి 7.25 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి అండగా నిలుస్తూ.... కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటికి 33 విడతలుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ ఇరవై నెలల పాలనలో మొత్తం 1245 మంది లబ్ధిదారులకు 9.96 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం

# రంజాన్ శుభాకాంక్షలు

### ✻ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, మార్చి 20 (జాతీయ వార్త):** ముస్లింలకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈద్ పండుగ మీ ఇంటికి కొత్త వెలుగులు తీసుకు రావాలని, అల్లాహ్ దీవెనలతో మీ ఇంట ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని, రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

## కొత్త వెలుగులు నింపాలి

### ✻ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



ముస్లిం సోదర, సోదరీ మణులకు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ, వైసీపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు తూమాటి మాధవరావు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాసం, ప్రార్థనలు, దానం వంటి ఆచారాలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, నెలవంకతో ప్రారంభమయ్యే ఈ పవిత్ర కాలం ఈద్ ఉల్ ఫితర్ పండుగతో ముగుస్తుందని అన్నారు. ఈ రంజాన్ పండుగ అందరు ముస్లిం కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు ఆకాంక్షించారు.

## అల్లాహ్ చల్లగా చూడాలి

### ✻ వైసీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్





పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ రంజాన్ నెలలో నియమ నిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో, దాన ధర్మాలతో కఠిన ఉపవాస దీక్షలు పూర్తి చేసుకుని ముస్లిం సోదరులు కోరుకున్న ప్రతి కోరిక నెరవేరాలని మాజీ శాసనసభ్యులు వైసీపీ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఓ ప్రకటనలో అన్నారు. రంజాన్ మాసపు ఉపవాస దీక్షలకు, ప్రార్ధనలకు చివరి అంకమైన ఈద్–ఉల్–ఫితర్ సోదర భావం, సమానత్వం సమైక్యత స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నాను. అల్లా నియోజకవర్గ ప్రజలపై చల్లగా చూడాలని సుఖశాంతులు నిత్యం నెలకొని ఉండాలన్నారు. నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్యాగం, సేవానిరతి, పవిత్రతకు ప్రతీక రంజాన్

### ✻ ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



రంజాన్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ముస్లిం సోదర, సోదరీమణులకు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్థనలతో గడపి, పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవ చింతన, భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ముస్లిం సోదరులు తమ ఇష్టదైవాన్ని కొలవడం ఆదర్శప్రాయమన్నారు. అల్లాహ్ కృపా కటాక్షాలతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలన్నారు. రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు మసీదులకు రానున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహించాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.



## ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి తనయుడు
# అవినాష్ పుట్టినరోజు వేడుకలు



**కందుకూరు, మార్చి 20 (జాతీయ వార్త):** కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పెద్ద కుమారుడు అవినాష్ పుట్టినరోజు వేడుకలను కోవూరు రోడ్డులో స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో గురువారం రాత్రి నిర్వహించారు. టీం ఐఎన్ఆర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సౌజన్య పాల్గొన్నారు. టిడిపి నేతలతో కలిసి కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. పిల్లలందరినీ పలకరిస్తూ స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, పిల్లలు కలిసి అవినాష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ముచ్చు రాజ్యలక్ష్మి, అశ్వినీరాణి, శివపార్వతి, గుమ్మా శివ, అత్తంటి శివకృష్ణ, సవిడిబోయిన వెంకట కృష్ణ, భవనాసి వెంకటేశ్వర్లు, పీలా శ్రీనివాసులు, నీలిశెట్టి శివరామకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, మచ్చా మనోహర్, నాదెండ్ల మధు, జమ్ము చైతన్య, చుంచు వేణు, జక్కుల శ్రావణ్, పెదకత్తుల రవి, ముప్పవరపు వేణు, చల్లా మహేంద్ర, కందల రాజశేఖర్ పాల్గొన్నారు.





## 12 పీఆర్‌సీ కమిషన్‌ను నియమించండి

### బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉలవపాడు మండల శాఖ

**ఉలవపాడు, మార్చి 20 (జాతీయ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే 12వ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉలవపాడు మండల శాఖ డిమాండ్ చేసింది. ఉలవపాడు ఎంఈఓ ఆఫీస్ వద్ద శుక్రవారం నిరసనను తెలియజేసి ఎంఈఓ 2 పీ వీ రమణయ్యకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల శాఖ ప్రతినిధులు మాట్లాడుతూ వెంటనే పెండింగ్ డిఏలను ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలలో రోస్టర్ కం మెరిట్‌ను అమలు చేయాలని , వెంటనే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ పీఎఫ్ ఏపీ జి ఎల్ఐ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడికొండ భాస్కర్, దార్ల కోటేశ్వరరావు, ఉలవపాడు మండల అధ్యక్షులు పున్నేపల్లి శ్రీను, జిల్లా నాయకులు దన్నాసి శోభన్ బాబు, వెలిచెర్ల కోటేశ్వరరావు, మహిళా కార్యదర్శి దాసరి వెంకటరత్నమ్మ, మండల నాయకులు పాలేటి సుబ్బారావు, దాసరి బాలయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుదర్శి ప్రభాకర్, పున్నేపల్లి గోపి పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను బుర్రా పరామర్శ





**కందుకూరు, మార్చి 20 (జాతీయ వార్త):** కమ్మవారిపాలెంలో ఇటీవల మరణించిన వైస్సార్సీపీ బూత్ కమిటీ అధ్యక్షులు పోకూరి వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి ఆయన తండ్రి పోకూరి బాలకోటయ్యని మాజీ శాసనసభ్యులు వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం పరామర్శించారు. అలాగే కందుకూరు పట్టణం ఆది ఆంధ్ర కాలనికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు, వార్డ్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు కుడుముల మాలకొండయ్య అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నాను అని అన్నారు. బుర్ర వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ సహాయ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు నల్లమోతుల చంద్రమౌళి, క్రిస్టియన్ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, అప్పనబోయిన రాజేష్, కందుకూరు పట్టణ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జంగిలి సుబ్బారావు,వార్డు అధ్యక్షులు గౌడపేరు. క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు వంకాయలపాటి మోషే, రేణమాల శింగయ్య, సూరపోగు అఖిల్,అత్యాల సురేష్, అత్యాల కిషోర్, తాటిపర్తి కోటేశ్వరరావు వార్డు కార్యకర్తలు ఉన్నారు.

# నల్ల నల్లితో మామిడి రైతులు కుదేలు

**ఉలవపాడు మార్చి 20 (జాతీయ వార్త):** ఉలవపాడు మండల ప్రాంతంలో ఉన్న మామిడి తోటలపై నల్ల నల్లి, తెల్ల తామర వైరస్ ముప్పేట దాడి చేస్తుందని రైతులు వాపోతున్నారు. ఈ నల్ల నల్లి తామర మామిడి తోటల్లో పూతలపై చేరి పత్ర హరితాన్ని పీల్చి పూత పిందె దశలోనే మామిడి రైతులను కుదేలు చేస్తుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటి వరకు మామిడి తోటలకు 10 నుండి 15 సార్లు మందులు పిచికారి చేశారంటే మామిడి తోటలకు చేరిన వైరస్ ఎంత తీవ్రంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. గత రెండు సంవత్సరాల నుండి మామిడి తోటలపై దాడి చేస్తున్న ఈ వైరస్ తో తీవ్రంగా నష్టపోయామని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. వీటికి తోడుగా కొత్తగా తెల్ల తామర కూడా చేరి మామిడి రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. ఈ వైరస్ నివారణ కు మామిడి రైతులు వ్యాపారస్తులు ఇప్పటికే పై మందులకు లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి మామిడి తోటలు సాగు చేస్తున్నారని, కానీ పంట చేతికి అంది వచ్చే సమయానికి ఇలాంటి వైరస్‌లతో మామిడి సాగు అంటేనే భయం వేస్తుందని రైతులు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తోటలకు మందులు పిచికారి చేస్తున్న కూలీలకు ఈ వైరస్ ఒంటి మీద పడినప్పుడు కళ్ళు మంటలు చర్మంపై దద్దుర్లు వస్తున్నాయని కనీసం మందులు పిచికారి చేయడానికి కూలీలు కూడా రావడంలేదని మామిడి రైతులు తెలిపి వాపోయారు. భవిష్యత్తు రోజుల్లో మామిడి తోటలు సాగు చేయడం కష్టతరం అవుతుందని రైతులు అంటున్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది అయినా మామిడి దిగుబడి బాగుంటుందనుకున్న తరుణంలో నల్ల నల్లి మామిడి పంటను నాశనం చేసిందని రైతులు వాపోతున్నారు. నల్లనల్లి నివారణకు ఎన్ని మందులు పిచికారి చేసిననా ఫలితం శూన్యమని ఇప్పటికైనా ఉద్యాన శాఖాధికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని మండల ప్రాంత మామిడి రైతులు కోరుతున్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546